విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

# 8వ తేదీ లోపు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల స్లిప్పుల పంపిణీ

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు**

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల స్లిప్పుల పంపిణీ కార్యక్రమం ఈనెల 8వ తేదీలోగా పూర్తి చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్ బాబు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి తెలిపారు. బుధవారం సాయంత్రం వెలగపూడి సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పట్టభద్రులు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై సంబంధిత రిటర్నింగ్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి వారి క్యాంపు కార్యాలయం నుండి పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో మొత్తం1,15,800 మంది ఓటర్లు ఉన్నారని, అందులో పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజక వర్గానికి 1,07,635 మంది ఓటర్లు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి 8,165 మంది ఓటర్లు ఉన్నారన్నారు.ఓటర్ల స్లిప్పులు ముద్రించామని వాటి పంపిణీ ఇప్పటికే మొదలు పెట్టామని ఈనెల 8 వ తేదీలోగా అన్ని ఓటర్ల స్లిప్పులు సంబంధిత ఓటర్లకు అందజేస్తా మన్నారు. పోలింగ్ సామాగ్రి, పోస్టల్ బ్యాలెటు పత్రాలు సిద్ధం చేసుకుంటున్నా మన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు, ఏపీఓలకు గత ఫిబ్రవరి నెల 27వ తేదీన మొదటిసారి శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. మళ్లీ వారికి ఈనెల9 వ తేదీన రెండో విడత శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. సూక్ష్మ పరిశీలకు లకు కూడా ఈనెల 6 వ తేదీన శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో మొత్తం169 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, అందులో పట్టభద్రుల కోసం 129, ఉపాధ్యాయుల కోసం 40 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. వీటిల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని , వెబ్ కాస్టింగ్ విధులు నిర్వహించే వారికి ఈనెల 8 వ తేదీన శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిని నిరంతరం సంప్ర దిస్తున్నామని జిల్లాలోని నాలుగు డివిజన్లలో అవసరమైన అన్ని బ్యాలెట్ పెట్టెలు సిద్ధంగా ఉన్నాయన్నారు.ఓటర్ కార్డుతో ఆధార్ అనుసంధానం పురోగతిలో ఉందని నెల్లూరు నగరం గ్రామీణ ప్రాంతాల మినహా మిగతా అన్నిచోట్ల పూర్తయిందన్నారు. జిల్లాలో పోలింగ్ నిర్వహణకు 440 మంది పిఓలు ఎపిఓ లను నియమించడం జరిగిందని,వారికి ఫారం- 12 పోస్టల్ బ్యాలెట్లు అందజేసి ఈనెల 9 వ తేదీన వాటిని తిరిగి సేకరిస్తామన్నారు. జిల్లా పోలీసు అధికారి సిహెచ్ విజయ రావు మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో 1300 మంది వివిధ ర్యాంకుల అధికారులు సిబ్బందిని ఎన్నికల విధులు కోసం నియమించామని, 49 ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశామని, 21 రూట్లలో సెక్టోరల్ మొబైల్ అధికారులను నియమించామని వివరించారు. గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద తగినంత భద్రతా దళాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం గస్తీ చేస్తున్నాయన్నారు.అనంతరం కలెక్టర్ జిల్లాలోని ఎన్నికల అధికారులతో మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించాలన్నారు.అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఓటు హక్కు కలిగిన పిఓలు, ఏపీవో లకు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్లు అందజేసి తిరిగి సేకరించాలన్నారు. పోలింగ్ సజావుగా నిర్వహిం చేందుకు వీలుగా పిఓ ఏపీవోలకు, సూక్ష్మ పరిశీలకులకు, వెబ్ క్యాస్టింగ్ సిబ్బందికి భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు.పోలింగ్ సామాగ్రి సజావుగా పంపిణీ అయ్యేలాగా పక్కాగా పంపిణీ కేంద్రాలు ఏర్పాట్లు చేయాలన్నారు.పోలింగ్ విధులకు హాజరయ్యే అధికారులు సిబ్బందికి కావలసిన భోజనము, మంచినీరు తదితర ఏర్పాట్లు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. పోలింగ్ రోజున గంటల వారి

పోలింగ్ శాతం నివేదికలు ఎప్పటికప్పుడు సకాలంలో పంపాలన్నారు. బూతు స్థాయి అధికారుల నుండి డివిజనల్ సాయి అధికారుల వరకు అందరూ అందుబాటులో ఉండాలన్నారు.కంట్రోల్ విభాగాలు, వెబ్ కాస్టింగ్ పనితీరు సరిగా జరుగు తుందో లేదో పరిశీలించాలన్నారు.వాకి టాకీల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చాలన్నారు. టీవీలలో కూడా బ్రేకింగ్ వార్తలు గమనించాలని అవసరాన్ని బట్టి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.సీఈవో ,పరిశీలకులు, రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి పోలింగ్ రోజున సంప్రదించినప్పుడు వెంటనే స్పందిం చాలన్నారు. ఈనెల 13వ తేదీ పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ పెట్టెలు, పోస్టల్ బ్యాలెట్ పెట్టెలు, అన్ని రకాల నివేదికలు తీసుకొని చిత్తూరులో రిటర్నింగ్ అధికారికి అప్పగించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా నుంచి సంయుక్త కలెక్టర్ రోణంకి కూర్మానాద్, ఎన్నికల ఏఆర్ఓ, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, అదనపు ఎస్పీ హిమవతి, కందుకూరు సబ్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, నెల్లూరు, కావలి ఆర్డీవోలు ఏ మలోల, సీనా నాయక్, ఎన్నికల నోడల్ అధికారులు బాపిరెడ్డి, ప్రేమ్ కుమార్, బి చిరంజీవి, వెంకట్రావు, శ్రీనివాసులు, సురేష్ కుమార్, చెన్నుడు తదితర అధికారులు పాల్గొన్నారు.

# టైలర్స్ సమస్యలు పరిష్కరించండి

**-వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి- అధ్యక్షుడు జంషీద్ బాషా**

**విశాలాంధ్ర- అనుముసముద్రంపేట:** రెక్కాడితే గాని డొక్కాడని స్థితిలో ఉన్న దర్జీల కు ప్రభుత్వం అండగా నిలవాలని వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఆదుకోవాలని ఏఎస్పేట మండలం టైలర్స్ యూనియన్ నాయకులు జంషీద్ భాష అధికారులను కోరారు.మండల కేంద్రమైన ఏ ఎస్ పేటలో టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత కుట్టు మిషన్ సృష్టికర్త విలియమ్స్ హెూవే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జంషీద్ భాష మాట్లాడుతూ సమాజములో మనిషి పాత తరం నుంచి కొత్త తరం వరకు నాగరికతలో వచ్చిన మార్పులకు అనుగుణంగా బట్టలు కుడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. సమాజం తో మమేకమై అందరికి ఉపయోగకరం గా జీవిస్తూ పది మందికి ఉపయోగ పడటం చాలా సంతోషంగా ఉందని అందరి సహకారం తో టైలర్స్ అభివృద్ధి కి కృషి చేస్తాను అని తెలిపారు. ప్రభుత్వం టైలర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమానికి భారీగా టైలర్స్ తరలి వచ్చి సహా పంక్తి భోజనం చేశారు.

# సైబర్ నేరగాళ్ల చేతివాటం

- కండక్టర్ అకౌంట్ నుంచి రూ.90 వేలు కొట్టేసిన నేరగాళ్లు
- గంటలోపు మూడుసార్లు
- అయోమయానికి గురైన కండక్టర్ జనార్ధన్ రెడ్డి

**విశాలాంధ్ర-అనుమసముద్రంపేట:** సైబర్ నేరగాళ్ల చేతివాటం వలన ఓ కండక్టర్ అకౌంట్ నుంచి గంట లోపు మూడుసార్లు 90 వేల రూపాయలు విత్ డ్రా చేసి కొల్లగొట్టారు. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపు అకౌంట్ లో ఉన్న డబ్బంతా మాయం కావడంతో ఆర్టీసీ కండక్టర్ జనార్దన్ రెడ్డి అయోమయానికి గురయ్యారు. సైబర్ నేరగాళ్ల చేతివాటం మీద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు, 19 30 సైబర్ పోలీసులకు ఆయన సమాచారం అందించారు. ఆ మేరకు వారు కేసు నమోదు చేసి పరిశీలిస్తున్నారు. వివరాల్లో కెళితే ఆర్టీసీ కండక్టర్ గా ఆత్మకూరు డిపోలో పనిచేస్తున్న జనార్దన్ రెడ్డి కి ఆత్మకూరు ఎస్బిఐలో ఉన్న అకౌంట్లో 1,00,000 రూపాయలకు పైగా నగదు జమ చేసి ఉన్నారు. అవసరాలు నిమిత్తం జమ చేసిన నగదును సైబర్ నేరగాళ్లు బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట 25 నిమిషాలకు 30 వేలు ఒకసారి, ఒంటి గంట 30 నిమిషాలకు 30000 ,రెండు గంటలకు మూడోసారి 30,000 వంతున మూడుసార్లు గంటలోపు 90000 విత్ డ్రా చేసినట్లు జనార్దన్ రెడ్డి ఫోన్ కు సమాచారం అందింది. ఆయనకు తెలియకుండా విత్డ్రా ఎవరు చేశారా అని ఆలోచించి సంబంధిత బ్యాంక్ అధికారులకు ఫోన్ చేసి సమాచారం అందించారు. దాంతో ఖాతాను వారు స్తంభింప చేశారు. ఆయన సెల్ ఫోన్ కు వచ్చిన సమాచారం మేరకు తన ఖాతాలోని నగదు గౌరీ శంకర్ అనే వారి ఖాతాకు వెళ్లినట్లు తెలుస్తోంది. అయితే గౌరీ శంకర్ ఎక్కడ ఉంటాడో వివరాలు తెలియ రాలేదు. అనంతరం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని వారు సూచించడంతో 1930 నెంబర్ కు సమాచారం అందించారు. ఆ మేరకు వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో సైతం ఏ ఎస్ పేట మండలంలోని రాజవోలు, చిరమన తదితర గ్రామాలలో పలువురి ఖాతాలోని నగదును సైబర్ నేరగాళ్లు కొల్లగొట్టిన విషయం విదితమే. ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వాడుతున్న వినియోగదారులు వారి యూపీఐ నెంబర్లను, ఓటీపీ నెంబర్లను చాలా జాగ్రత్తగా గోప్యం గా ఉంచుకోవాలని పోలీస్ అధికారులు తెలుపుతున్నారు.

# మ్యాన్ హోల్ నుండి మెషిన్ హోల్ దిశగా నెల్లూరు..

- ప్రధాని మోడీకి వివరించిన కమిషనర్
- ప్రధానితో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కమిషనర్

**విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్:** నెల్లూరు నగరం మ్యాన్ హోల్ నుండి మిషన్ హోల్ దిశగా పురోగతి సాధించిందని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ప్రధాని మోదీకి వివరించారు. ప్రధాని మోదీతో వెబినార్ లో పాల్గొనే అవకాశం నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ హరితకు లభించింది. బుధవారం ప్రధాని మోడీ పోస్ట్ బడ్జెట్ వెబినార్-2023 సమావేశం నిర్వహించారు. 100 శాతం మెకానికల్ డీ స్లెడ్జింగ్ ఆఫ్ సెప్టిక్ ట్యాంక్ అమలు చేయడంలో నెల్లూరు నగరపాలక సంస్థ దేశంలోనే అగ్రగామిగా ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ నిర్వహించిన వెబినార్ లో కమిషనర్ హరిత పాల్గొని సఫారీ మిత్ర కార్మికుల కోసం చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. నెల్లూరు లో మాన్యువల్ స్కావెంజింగ్ నిషేధించామని 14420 కాల్ సెంటర్, హెల్ప్ లైన్ ద్వారా సఫాయి మిత్ర ఉద్యమ యోజన అనే స్కీం ద్వారా డీస్లెడ్జింగ్ మెషిన్ కొనిచ్చామని, నెల్లూరు నగర పాలక సంస్థ వారికి ఉపాధి భద్రత ఇచ్చి, ప్రతి నెల ఆయా కార్మికులకు రూ.10 వేలు వరకు ఆదాయం వచ్చే విధంగా జీవనోపాధి కల్పిం చామని వివరించారు. కాల్ సెంటర్ కు వచ్చే ప్రతి కాల్ ను రొటేషన్ పద్ధతిలో ఆపరేటర్స్ కు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. డీస్లెడ్జింగ్ ఆపరేటర్స్ కు ఎస్ ఎస్ టిపి హరనాథ పురంలో వినియోగంలో వుందని అందులో పని చేసే వారికీ పిపిఈ కిట్లు, సేఫ్టీ గేర్ ఐటమ్స్ ఇచ్చి తగు విధంగా శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. ఈ వెబ్ సెమినార్ లో సఫాయి మిత్రా కార్మికుడు టి రవికుమార్ పాల్గొని, వారు పని చేసే విధానంను వివరించారు. సెప్టిక్ ట్యాంక్ ను ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి శుభ్రపరచుకునే విధంగా

ఇంటి యజమానికి సూచనలు జారీ చేయాలని తెలిపారు. ఐ ఎస్ కోడ్ 2470 ప్రమాణాలు అనుసరించి సెప్టిక్ ట్యాంకు ను నిర్మించుకునే సమయంలో పొడవు, వెడల్పు ఎత్తు, వచ్చే వ్యాసార్థం ఘన పరిమాణంను బట్టి సెప్టిక్ ట్యాంకును కట్టుకోవాలన్నారు. దాని వల్ల క్లీనింగ్ సమయంలో గాలి, వెలుతురు అన్ని వచ్చి క్లీనింగ్ కు అనువుగా ఉండి డీస్లెడ్జింగ్ ఆపరేషన్ కు వీలుగా ఉంటుందని చెప్పారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి "సఫాయి మిత్ర"కి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలన్నారు. పట్టణంలో ఉన్న ప్రజలందరూ కాల్ సెంటర్ 14220 ను ఉపయోగించు కొని రిజిస్ట్రేషన్ డీస్లెడ్జింగ్ ఆపరేటర్స్ ద్వారా మీ సెప్టిక్ ట్యాంక్ ను శుభ్రం చేసుకోవాలని తెలిపారు. వెబ్ సెమినార్ వీడియో కాన్ఫరెన్సు లో నెల్లూరు నగర పాలక సంస్థ ఎస్ ఈ టి. సంపత్ కుమార్, ఈ ఇల్లు సంజయ్ , చంద్రయ్య , నవజీవన్ ఎన్జీవో అధ్యక్షుడు సహదేవయ్య పాల్గొన్నారు.

# కొత్త మెనూ ప్రకారం భోజనాలు పెట్టండి

- సూపర్వైజర్ ను కోరిన చిన్నారుల తల్లులు
- నెలల తరబడి మెనూ పాటించడం లేదు
- అంగన్వాడీ కార్యకర్త సమయపాలన పాటించడం లేదు
- తల్లుల ఆరోపణ

**విశాలాంధ్ర- అనుమసముద్రంపేట:** అంగన్వాడీ కేంద్రంలో మెనూ ప్రకారం చిన్నారులకు పౌష్టికాహారం అందించడం లేదని అడిగితే గొడవలకు వస్తున్నారని సమయపాలన పాటించడం లేదని, నిబంధనలు పట్టించుకోకుండా ఇష్టానుసారంగా పనిచేస్తున్నారని చిన్నారుల తల్లులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లుల గ్రామస్తుల ఫిర్యాదు మేరకు బుధవారం ఏఎస్ పేట మండలం తెల్లపాడు మెయిన్ అంగన్వాడీ కేంద్రంలో తల్లుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కస్తూరి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తల్లులు అంగన్వాడీ కేంద్రంలోని సమస్యలను సూపర్వైజర్ దృష్టికి తెచ్చారు. నెలల తరబడి ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం చిన్నారులకు పౌష్టికాహారం ఎందుకు అందించడం లేదో చెప్పాలని పట్టుబట్టారు. అంగనవాడి కార్యకర్త తమకు సక్రమంగా సమాధానం చెప్పడం లేదని అడిగితే గొడవలకు వస్తున్నారని వారు ఆమె దృష్టికి తెచ్చారు. ప్రతి నెల తల్లుల సమావేశం అంగన్వాడి కేంద్రంలో జరపాలని కోరారు. తాను కొత్తగా వచ్చానని ఇకపై అన్ని సక్రమంగా ఉండేలా చూస్తాను అన్నారు .ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు పౌష్టికాహారం పంపిణీ, స్టాకు వివరాలను సూపర్వైజర్ పరిశీలించారు. చిన్నారుల తల్లుల కోరిక మేరకు సమావేశాలు జరుగుతాయని, ఆమె తెలిపారు. తెల్లపాడు కేంద్రంలో ఒక గర్భవతి, మూడు సంవత్సరాలలోపు 7మంది, ఆరేళ్ల లోపు వారు 9 మంది మొత్తం 17 మంది పౌష్టికాహారాన్ని పొందుతున్నారని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు ప్రతిరోజు ప్రభుత్వం నిర్ణయించిన సమయాలను పాటించి కేంద్రాలను నిర్వహించాలని సూపర్వైజర్ కస్తూరి తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం చిన్నారులకు గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు అన్నారు. ఈ సమావేశంలో అంగన్వాడీ కార్యకర్త, అయా , తల్లులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకులు తనిఖీలు

**విశాలాంధ్ర - కలువాయి :** జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మేరకు ఈ రోజు కలువాయి తహసీల్దారు, సొమ్లా నాయక్ , సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ ఐ. రవి కలువాయి పరిధిలోని శ్రీ బాలాజీ ఫిల్లింగ్ స్టేషన్, యస్ కే మొహమ్మద్ నియాస్ ఫిల్లింగ్ స్టేషన్, గార్లపాడు వద్ద నున్న స్టార్ ఫిల్లింగ్ స్టేషన్ను తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో పెట్రోల్, డీజల్ నాణ్యత ప్రమాణాలు, స్టాక్ పొజిషన్, కస్టమర్ల సౌలభ్యం కోసం ప్రభుత్వ ము నిర్దేశించిన డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్, వాహనాలకు ఫ్రీ ఎయిర్, తదితర వసతులను పరిశీలించినారు. ఎంక్వైరీ సమాచారం మొబైల్ యాప్ ద్వారా అనుసంధానం చేసి, కస్టమర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ఆన్ లైన్ చెల్లింపులకు ఎక్కువ అవకాశం ఇస్తూ, తగు జాగ్రత్తలు తీసుకోవలని ఆదేశాలు జారీ చేశారు.

# ఉపాధి సిబ్బందితో ఎంపీడీవో సమావేశం

**విశాలాంధ్ర - నెల్లూరు:** సీతారాంపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఐజాక్ ప్రవీణ్ సీతారా మ పురం లోని బిట్ 2 సచివాలయంను తనిఖీ చేశారు. పేదల వైద్యానికి ఉపకరించే ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పింఛన్ పంపిణీ వివరాలను అడిగి తెలుసుకుని నూరు శాతం పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు సంబంధించిన సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. తనిఖీ సమయంలో సిబ్బంది హాజరు పరిశీలించి 90 శాతం హాజరు గుర్తించి సంతృప్తి వ్యక్తం చేశారు.పంచాయతీ కార్యదర్శి, ఇతర సచివాలయ సిబ్బంది హాజరయ్యారు. అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందితో కలిసి సీతారాంపురం ఎస్సీ కాలనీ నందు ఉపాధి హామీ పనులకు జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం హాజరై కొలతల ప్రకారం పనిచేస్తూ పూర్తి వేతనం పొంది పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ప్రజలను కోరారు.

# అగ్ని ప్రమాదంపై అవగాహన

**విశాలాంధ్ర- నెల్లూరు:** అగ్ని ప్రమాదం సంభవించి న ప్పుడు, తీసుకోవలసిన జాగ్ర త్తలు, దీని నివారణ చర్యలు గురించి కోవూరు ప్రభుత్వం ఆసుపత్రి వైద్యులకు, సిబ్బంది కి, అగ్ని మాప కేంద్రం అధికారులు బుధవారం అవగాహన కల్పించారు. అనంతరం, ప్రమాదం సంభవించడానికి కారణాలను ప్రాక్టికల్గా ప్రయోగాత్మకంగా చేశారు. ముందస్తు చర్యలో భాగంగా ప్రాణ, అస్తి నష్టం వాటిల్ల కుండా ఉండాలంటే ఎలాంటి చర్యలు చేపట్టాలనే అంశం పై వివరించారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సూపరడెంట్ డాక్టర్ విజేత, జనరల్ సర్జన్, వెంకట చలపతి, జనరల్ పీజీ షియేన్, సలాద్దీన్, గర్భవ్యాధి నిపుణులు, భారతి, కౌశికలు, డాక్టర్, పెంచలయ్య,ఆసుపత్రి సిబ్బంది, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

# లీగల్ అవేర్నెస్ కార్యక్రమం

**విశాలాంధ్ర - నెల్లూరు:** ఉమెన్స్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్టుమెంటు అనుసంధానంగా నిర్వహించాలని ఎన్ఎల్ఎస్ఎ, ఎన్సి డబ్ల్యు ఆదేశాల మేరకు నెల్లూరు సందర్శించి సదరు విషయమై చర్చించినారు. అందులో భాగంగా దిశ వన్ స్టాప్ సెంటర్ (సఖి), దిశ పోలీసు స్టేషన్ నెల్లూరును ఆకస్మిక తనిఖీ చేశారు. సఖి వారి సేవలను, సఖీలో నమోదయ్యే కేసులను విచారిస్తూ దిశ చట్టం పై అవగాహన కల్పించాలని సూచించారు. గృహ హింస కు సంబందించిన ఇద్దరు మహిళలతో మాట్లాడి వారికి కూడా కౌన్సెలింగ్ చేసి బారోసా ఇచ్చారు. తదుపరి దిశ పోలీసు స్టేషన్ డి ఎస్పి తో ఐసిడిఎస్ పి.డి. తో ఎన్ఎల్ఎస్ఎ, ఎన్సి డబ్ల్యు కార్యక్రమం గురించి చర్చించి ఈ ఆవరేనేస్స ప్రగీతం ద్వారా చట్టం మీద అవగాహన కల్పిస్తూ ఇంకనూ జిల్లాలోని మహిళా బాదితులకు అండగా నిలబడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారిత అధికారిని టి. సౌజన్య , సఖి అడ్మిన్ . ఎస్కే షహనాజ్ , దిశ డి.ఎస్.పి. సఖి సిబ్బంది. పాల్గొన్నారు.

## శ్యామ్ ప్రసాద్ రెడ్డి ని గెలిపించాలని వైసీపీ ప్రచారం

**విశాలాంధ్ర- వలేటివారిపాలెం:** తూర్పు రాయలసీమ (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు )పట్టభద్రుల ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పోలినేనిపాలెం సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి, ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర, జేసీఎస్ మండలకన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు, మండలమీడియా అధికార ప్రతినిధి పరిటాల వీరాస్వామి అన్నారు. మండలంలోని పోలినేని పాలెం గ్రామంలో మంగళవారం పోలినేనిపాలెం సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి కి అమూల్యమైన మొదటి ప్రాధాన్యత(1)ఓటు వేసి గెలిపించండని వలేటివారిపాలెం మండలంలోని పోలినేనిపాలెం గ్రామంలోని ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఇంటూరి హరిబాబు, అనుమోలు సుబ్బారావు,అనుమోలు లక్ష్మీనరసింహం, అనుమోలు వెంకటస్వామి, వేణు గోపాల్ రెడ్డి, యాళ్ల శివకుమార్ రెడ్డి, యాళ్ల కిషోర్ రెడ్డి, గుత్తా గోపి పాల్గొన్నారు.

## ఏపీ ప్రజల నమ్మకాన్ని జగన్మోహన్ రెడ్డి పోగొట్టుకున్నారు

**- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాణిక్యాల రావు**

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** ఏపీ ప్రజల నమ్మకాన్ని జగన్మోహన్ రెడ్డి పోగొట్టుకున్నారనని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాణిక్యాల రావు అన్నారు. దొంగలు దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారని దొంగ ఓట్లతో గెలవాలని వైసీపీ దొంగలు చూస్తున్నారు. వైసీపీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి నకలీమద్యం కేసులో నిందితుడు సిలికా అక్రమరవాణా చేస్తున్న వ్యక్తి. పేర్నాటిని గెలిపిస్తే శాసన మండలి కలుషితం అవుతుందన్నారు. కంచర్ల శ్రీకాంతును గెలిపించు కునేందుకు అందరూ సమిష్టిగా పనిచెయ్యాలి.నకిలీ మద్యం, సిలికా అక్రమ రవాణా వంటి అక్రమాలలో సిద్ధహస్తుడుగా ఉన్న వైసీపీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డికి ఓటేస్తే.. శాసనమండలి కలుషితం అవుతుందని టీడీపీ సిటీ ఇన్చార్జి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి విమర్శించారు.. టిడిపి తరపున బరిలో ఉన్న విద్యావంతులు కంచర్ల శ్రీకాంత్ ను గెలిపిస్తే.. విద్యారంగ సమస్యలపై ఆయన పోరాడతారని వెల్లడించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో రాజానగరం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు తో కలిసి కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు.. వైసీపీ అధికారాన్ని అడ్డం పెట్టుకుని దొంగ ఓట్లను నమోదు చేయించుకుందన్నారు. ప్రతి నియోజక వర్గానికి సుమారు మూడు వేల ఓట్ల దాకా దొంగఓట్లు న్నా య న్నారు. కన్న తల్లిని, తోడబుట్టిన చెల్లిని దూరం పెట్టిన జగన్మోహన్ రెడ్డి.. రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని అధికార ప్రతినిధి మాణిక్యాలరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.. బాబాయ్ ను హత్య చేసి.. ఆ సానుభూతితో ముఖ్యమంత్రి అయిన నీచ చరిత్ర జగన్మోహన్ రెడ్డిదని ఆయన ఆరోపించారు. ఈ మీడియా సమావేశంలో మాజీ మునిసిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచర్జిలు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనీల్ ఆత్మీయ సమావేశం

**విశాలాంధ్ర - నెల్లూరు సిటీ:** నెల్లూరు నగరంలోని మూలాపేట శ్రీ పొట్టి శ్రీరాములు బొమ్మ వద్ద వైసిపి. నాయకులు షేక్ షంషీర్ ఆధ్వర్యంలో నిర్వహించి న 39, 40 డివిజన్లకు సంబంధించిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా నగర శాసన సభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ పాల్గొని ప్రసం గించారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా నన్ను గెలిపించి ఈ స్థాయిలో నిలబెట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని, నగర నియోజకవర్గ ప్రజలను ఎన్నటికీ మరిచిపోలేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్, జంగమ కార్పొరేషన్ చైర్ పర్సన్ వావిలేటి ప్రసన్న, వై సి.పి. నాయకులు షేక్ షంషీర్, మానికల సునీల్, నూనె ప్రసాద్, అరుణమ్మ, శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పరదాలు లేకుండా ప్రజల మధ్య తిరగగలవా?

## జగన్‌కు జనసేన నాయకుల సవాల్

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** విశ్వసనీయత తర్వాత సంగతి గాని ఒకటో తారీకు ఉద్యోగస్తులకు జీతాలిచ్చావా జగన్అంటూ జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ వద్ద నిరసన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 175 నియోజకవర్గాల్లో ఒక్క నియోజకవర్గంలో కూడా పరదాలు లేకుండా తిరగలేని జగన్ ఈరోజు విశ్వసనీయత గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. దేవుని దయతో చల్లని ఆశీస్సులతో బిడ్డ జగన్ 175 కు 175 సాధిస్తానని సోది చెప్పారు.అనంతరం ఊగిపోతూ ప్రతిపక్షాల వ్యూహాల అర్థం కాక సవాళ్లు విసిరాడు.మేము కూడా పార్టీ తరపున సవాలు విసురుతున్నా 175 నియోజక వర్గాలలో ఒక్క దానిలో నైనా పరదాలు సెక్యూరిటీ లేకుండా తిరగ గలవాజగన్ అని ప్రశ్నించారు.

# ఉడ్ హౌజ్ సంఘం హత్య కేసులో నిందితుల అరెస్ట్: డిఎస్పి

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** ఫిబ్రవరి 24 న నెల్లూరు నవాబు పేట ఉడ్ హౌజ్ సంఘం లో బి.మహేష్ అనే యువకుని హత్య కేసులో నిందితులను అరెస్ట్ చేసిన నవాబుపేట పోలీసులు మొత్తం 8 మంది నిందితుల్లో 7 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు.ముద్దాయిలు అంతా నేర చరిత్ర కలిగిన వారే.వీరి పై నెల్లూరు లోని పలు పోలీసు స్టేషన్లలలో కేసులు ఉన్నాయి.ప్రధాన నిందితుడు నెల్లూరు వేదయపాలెం కు చెందిన సుజన్ కృష్ణ ఫిబ్రవరి 24న నెల్లూరు నగరంలోని వుడ్ హౌస్ సంఘం వద్ద మహేష్ అనే యువకుడిని దారుణంగా హత్య చేసిన కేసులు ముద్దాయిలను మీడియా ముందు ప్రవేశపెట్టిన నెల్లూరు నగర డిఎస్పి శ్రీనివాసులురెడ్డి హత్యకు సంబంధించి పూర్తి వివరాలు తెలియజేశారు.మృతుడు మహేష్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద జరిగిన చిన్న గొడవలు కృష్ణ అలియాస్ చింటూ అనే యువకుల్ని కొట్టడంతో ఈ విషయంపై కక్ష పెంచుకున్న సుజన్ కృష్ణ నేర చరిత్ర కలిగిన మరో ఏడు మందితో కలిసి వద్ద 24వ తేదీ స్నేహితులతో కలిసి క్యారమ్స్ ఆడుతున్న మహేష్ ను కత్తులతో విచక్షణ రహితంగా పొడిచి చంపేశారని ఈ హత్యలో మొత్తం ఎనిమిది మంది పాల్గొనగా ఏడు మందిని అరెస్ట్ చేశామని మరో నిందితు డిని కూడా త్వరలో పట్టుకుంటామని ఈ నేరానికి పాల్పడిన వారందరూ నేర చరిత్ర కలిగిన వారని వీరిపై

నెల్లూరు నగరంలోని పలు పోలీస్ స్టేషన్ లో కేసులు ఉన్నాయని డీఎస్పీ శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. అరవ భూమి సుజన్ కృష్ణ,నెల్లూరు, కోకుల భాను విష్ణు వర్ధన్ గూడూరు, పాల సాయి జగదీష్ నెల్లూరు, మంచాల స్రవంత్,నెల్లూరు, షేక్ రెహమాన్ నెల్లూరు, ఆర్కుట్ వెంకటేష్ నెల్లూరు, చల్లా రవీంద్ర నెల్లూరును నిందితులు గుర్తించారు. ఈ హత్య కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన నవాబుపేట సిఐ సుబ్బారావు, ఎస్సై తిరుపతయ్య, సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు.

# మార్చ్ బీ2 బీ మెడికల్ ఉపకరణాల ట్రేడ్ ఫెయిర్ 32వ ఎడిషన్ మెడీకాల్ ఎక్స్ పో

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** మెడ్ ఎక్స్పర్ట్ బిజినెస్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించే అతిపెద్ద బీ2బీ మెడికల్ ఉపకరణాల ట్రేడ్ ఫెయిర్ అయిన మెడీకాల్ మార్చి17నుండి 19 వరకు హైదరాబాద్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో జరుగుతుంది. ఈ మెడీకాల్ 32వ ఎడిషన్ సర్జికల్ కాటన్ నుండి అధునాతన ఇమేజింగ్ పరికరాలు, శస్త్రచికిత్సా ఉపకరణాల వరకు ఆసుపత్రిలోని అన్ని అవసరాలపై దృష్టి పెడుతుంది.మెడీకాల్ వారు షోస్టాపర్ అయిన ఒక ఇంటరాక్టివ్ బ్రెయిన్ స్టార్మ్ కూడా నిర్వహిస్తున్నారు. మెడీకాల్ లో, వైద్యం నిర్వహణ కలిసి మేధోపరంగా ఉత్తేజపరిచే సెమినార్లు, వర్క్షాప్లు, అన్కాన్ఫరెన్స్ లు, ఆసు పత్రులని నడపడంలోని వ్యాపార అంశాలపై పరిజ్ఞానాన్ని పొంద డానికి, వ్యాప్తి చేయడానికి మెడికల్ ఫ్రెటర్నిటీ కోసం ఓపెన్ డిస్కషన్ సెషన్లని అందిస్తుంది. మెడీకాల్ బ్రెయిన్స్టార్మ్ లోని ఇంటరాక్టివ్ హెల్త్ కేర్ ఇంటెలి జెంట్సియా క్లుప్తంగా జ్ఞానాన్ని అందిస్తుంది.హెల్త్కేర్ పరిశ్రమలో

Medicall
hospital needs expo

ఉపయోగించే కొత్త నైపు ణ్యా లు, సాంకేతిక తలపై ప్రత్యక్ష అనుభవాన్ని ప్రేరే పిస్తుం ది.ఎక్స్ పో గురించి మాట్లాడుతూ "ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు చెందిన చిన్న, మధ్య తరహా ఆసుపత్రుల యజమానులు అర్హత కలిగిన పర్చేజ్ మేనేజర్లను కలిగి ఉండలేరు. ఈ ఆసుపత్రుల యజమానులందరినీ కలవడానికి పరికరాల కంపెనీల వద్ద తగినంత సేల్ఫోర్స్ కూడా లేదు. నేను నా ఆసుపత్రి కోసం కష్టాన్ని ఎదుర్కొన్నాను కాబట్టి, మెడీకాల్ అన్ని పరికరాల తయారీ దారులని ఒకే చోటుకి చేరుస్తుందని నేను అనుకున్నాను," అని మెడీకాల్ వ్యవస్థాపకులు, సీఈఓ ఎస్ మణివణ్ణన్ అన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు చేయాలి: ఎంఆర్‌పీఎస్

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: విజయవాడ స్మృతి వనంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పక్కనే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు తెలుగు రాష్ట్రాల చైర్మన్ పేరిపోగు వెంకటేశ్వరరావు మాదిగ డిమాండ్ చేశారు. నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవన్లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మాదిగల పట్ల వివక్ష చూపుతోందని ఆయన విమర్శించారు. ఇటీవల జరిగిన శాసన మండలి స్థానాలకు సంబం ధించి నాలుగు స్థానాలు మాలలకు ఇస్తే రెండు స్థానాలు మాత్రమే మాదిగలకు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి సంబంధించి విజయవాడ గాంధీనగర్ లోని ఐలాపురం కన్వెర్షన్ సెంటర్లో దళిత గిరిజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని మార్చి 24న పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన ప్రకటిం చారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బయ్య మాదిగ మాట్లాడుతూ నెల్లూరు చిత్తూరు జిల్లాలకు సంబంధించి మాదిగలకు సంబంధించి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించలేదన్నారు. మాదిగ లందరూ సమస్యల పరిష్కారం కోసం సంఘ టితంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బద్దెపూడి వెంకట్రావు, ఆనందరావు, ఇండ్ల చిరంజీవి, పలిగేల రమణయ్య, జలాది శ్రీనివాసులు, సల్మాన్, తాడిపర్తి రఘు పాల్గొన్నారు.

## వేపినాపి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర వైద్యాధికారి

విశాలాంధ్ర–రాపూరు: రాపూరు మండలం లోని వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం రాష్ట్ర వైద్యాధికారి డాక్టర్ వేంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి నెలలో గర్భవతుల పరీక్షలకు సంబంధించి అనీమియా టెస్టింగ్ గురించి, గర్భిణులను నేరుగా పిలిపించి వారితో సంభాషించి వారికి చేసే పరీక్షలు గురించి వారికి ఇచ్చే మం దులు గురించి వివరాలు కనుక్కున్నారు. పిహెచ్‌సి వేపినాపి రికార్డులు, ఏఎన్ఎం రికార్డులు, ల్యాబ్ టెక్నీషియన్ రికార్డులు చెక్ చేశారు. అనంతరం రాపూరు పిహెచ్‌సి లో కూడా ఏఎన్ఎం రికార్డులు చెక్ చేశారు. గర్భిణులను పిలిపించి వారికి అందించే వైద్య సేవలు గురించి చేసే పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు. క్షుణ్ణంగా పరీక్షించి, కొన్ని లోపాలు సవరించారు. గర్భిణులకు చేయాల్సిన పరీక్షలు గురించి ఇవ్వాల్సిన మందులు గురించి వివరంగా విశ్లేషణ చేసి హెచ్చరించరించారు. ఈ కార్యక్రమంలో వేపినాపి వైద్య అధికారి డాక్టర్ వివి సూర్య ధర్మేంద్ర, డాక్టర్ ఎన్ గిరీష్, పి హెచ్ఎన్ హసీనా, ఎంపీ హెచ్ఓ బాలకొండయ్య, సూపర్‌వైజర్ ఇందిరమ్మ, ఏఎన్ఎం కాంత మ్మ, ఏఎన్ఎం భార్గవి, ల్యాబ్ టెక్నీషియన్ శైలమ్మ పాల్గొన్నారు.

## 15న రాజధాని ముట్టడి: ఎంఆర్‌పీఎస్

విశాలాంధ్ర –మనుబోలు: ఈ నెల 15వ తేదీన రాజధాని ముట్టడి చేయనున్నామని జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పెంచలయ్య పేర్కొన్నారు. బుధవారం ఆయన సూళ్లూ రు పేట నుండి రాజధానికి పాదయాత్రలో భాగంగా మార్గమధ్యమైన మనుబోలు మండలానికి విచ్చేశారు. ఈ సందర్భంగా పెంచలయ్య స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తమ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు బిజెపి ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన మాటకు కట్టుబడకుండా తొమ్మిది సంవత్సరాలైనా కాలయాపన చేస్తోందని, దీంతో మాదిగ హక్కులను కాపాడు కునేందుకు తమ పాదయాత్ర చేపట్టామని తెలిపారు. ఈ నెల15న చేపట్టనున్న రాజధాని ముట్టడికి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా మాదిగ పెద్దలు శ్రద్ధ తీసుకొని ఈ యాత్రను జయప్రదం చేయాలని కోరారు.

## పేద మహిళలకు కుట్టు మిషన్లు వితరణ

విశాలాంధ్ర – కావలి: సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం 5 మంది పేద మహిళలకు స్వయం జీవనోపాధి నిమి త్తం ఉచితంగా కుట్టు మిష న్లు వితరణ చేశారు. పట్టణం లోని సంస్థ కార్యా లయంలో కుట్టు శిక్షణ వీటిని అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, అజిత్ బాబు మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా ఉచితంగా కుట్టు శిక్షణ నేర్పించడమే కాకుండా వారికి జీవనోపాధిని నిర్మించాలనే ఉద్దేశంతో ఈ రోజు 5 మంది మహిళలకు సంస్థ సభ్యుల సహకారంతో కుట్టు మిషన్లు వితరణ చేశారని తెలిపారు. ఈ రోజు కుట్టు మిషన్లు తీసుకున్న మహిళలు అందరూ సంతోషంగా తమ కుటుంబానికి ఆసరాగా నిలవాలని కోరారు. సంస్థకు కుట్టు మిషన్లు అందజేసిన సంస్థ సభ్యులకు సురేంద్ర ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సంస్థ గౌరవ సభ్యులు ప్రసాద్ రావు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించండి : సర్పంచ్

విశాలాంధ్ర– వలేటివారిపాలెం: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియ జేయాలని పోలినేనిపాలెం సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి అన్నారు. బుధవారం మండలం లోని పోలినేనిపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలినేనిపాలెం సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి అధ్యక్షతన నూతనంగా నియమించబడిన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు 'మా నమ్మకం నువ్వే జగన్' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేసీఎస్ మండలకన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు, మండల మీడియా అధికార ప్రతినిధి పరిటాల వీరాస్వామి, పోలినేనిపాలెం ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర హాజరై మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు నేరుగా చేరుతున్నాయని ఈ విషయాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత సచివాలయకన్వీనర్లకు, గృహసారథులయిన మీపై ఉందన్నారు. "మా నమ్మకం నువ్వే జగన్ "అనే నినాదంతో గృహసారథులు మార్చి 18నుంచి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలను, అభివృద్ధి ని ప్రజలకు వివరించి వారితో కొంత సమయం కేటాయించి వారి మద్దతు కోరాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ పార్టీ ప్రతిష్ట తకు కృషి చేయాలని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి ని ఎమ్మెల్యేగా మహీధర్ రెడ్డి ని గెలిపించాల్సిన బాధ్యత మీపై ఉందని అన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు వైసీపీ పార్టీని మరింత పటిష్టపరిచేందుకు పార్టీకి ప్రజలకు వారధిలా వ్యవ హరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీసీనియర్ నాయకు లు ఇంటూరి హరిబాబు, నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, యాళ్ల శివకుమార్ రెడ్డి, యాళ్ల కిషోర్ రెడ్డి,అనుమోలు లక్ష్మీనరసింహం,అనుమోలు వెంకటస్వామి, గుత్తా గోపి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతిని జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారు: టీడీపీ

విశాలాంధ్ర – నెల్లూరు: పరిశ్రమలు తేవడానికి కృషి చేయాల్సిన ముఖ్యమంత్రి తరిమేయడానికి కృషి చేస్తున్నారని 'జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని దోచుకుంటాను.. మీరు స్థానికంగా దోచుకోండి..' అని ఎమ్మెల్యేలను వదిలేశారని, అందుకు ఉదాహరణ నెల్లూరు రూరల్ లో శ్రీధర్ రెడ్డి చేసిన అరాచకాలే అని టీడీపీ నాయకులు ఆలపాటి రాజేంద్ర, అబ్దుల్ అజీజ్ అన్నారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా నెల్లూరు రూరల్ పరిధిలోని 26 డివిజన్ ఇంఛార్జి శివాచారి ఆధ్వర్యంలో చంద్రమౌళి నగర్ 12 వ వీధిలో డివిజన్ లోని పట్టభద్రుల ఓటర్లతో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సంద్భంగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేశారని ఏ రోజు ప్రజల మనోభావాలు దెబ్బతినేలా, ప్రజా సమస్యలు పట్టించుకోకుండా, వ్యక్తిగత అంశాలకు ప్రాధాన్యత ఇచ్చేలా వ్యవహరించలేదని, ఆయన సమాజాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చేవారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇప్పటివరకు ఎలాంటి ఉద్యోగ కల్పనకు పూనుకోలేదని, ఎటువంటి నోటిఫికేషన్ విడుదల చేయలేదని, ఏమైనా మాట్లాడితే మాంసం కొట్టు, చేపలు కొట్టు పెట్టి ఉద్యోగాలు ఇస్తున్నానని చెబుతున్నా రన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగుల ఖర్చుల కోసం తెచ్చిన నిరుద్యోగ భృతిని పెంచాల్సింది పోయి పూర్తిగా నిర్వీర్యం చేశారని, పట్టుభద్రులకు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చే ప్రాధాన్యతకు ఇది చక్కటి ఉదాహరణ అన్నారు. అధికారంలోకి రాగానే సిపిఎస్ సిస్టం అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక దానిపై అవగాహన లేక చెప్పామని అంటున్నారని ఇలా పచ్చిగా అబద్ధాలు చెప్పే ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడూ చూడ లేదన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత ఉచిత విద్య అని ప్రకటించి నేడు పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్సుమెంట్ ఇవ్వటం లేదని, అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కొనియాడబడుతున్న గొప్ప వ్యక్తి అంబేద్కర్ పేరును తొలగించి, జగన్ మోహన్ రెడ్డి పేరు పెట్టు కోవడంలో గల ఆంతర్యం ఏమిటో ప్రజలే గ్రహించాలని అన్నారు. గతంలో అధికారంలోకి రావటం కోసం తన తండ్రి గురించి ఎన్నో గొప్పలు చెప్పారని అధికారంలోకి వచ్చాక కనీసం తండ్రి పేరు కూడా ఎత్తటం లేదన్నారు. ప్రైవేటు ఉద్యోగాలు కూడా కల్పించలేక పోయారని పరిశ్రమలను తీసుకురావడానికి కృషి చేయాల్సిన ముఖ్యమంత్రి పరిశ్రమలను తరిమేయటానికి కృషి చేస్తున్నారని రాష్ట్రానికి అధిక శాతంలో ఇన్‌కయ టాక్స్ పే చేసే అమర్ రాజా కంపెనీను ఆంధ్ర రాష్ట్రం నుంచి తరిమేశారని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య లేదని అన్ని వర్గాల వారు సంతోషంగా ఉన్నారని జగన్ మోహన్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని మీడియా సోషల్ మీడియా ద్వారా కూడా అదే అబద్ధపు ప్రచారాలు చేయిస్తున్నారని అన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ కి ఒక బ్రాండ్ అంబాసిడర్ కావాలని నమ్మకం కలిగించే వ్యక్తి కావాలని మంచి సంకల్పం ఉండే వ్యక్తి కావాలని, జగన్మోహన్ రెడ్డి నైజం అలాంటిది కాదని ఎవరు పచ్చగా ఉంటే వారిని నాశనం చేస్తారని అన్నారు.మనం ఓటును అమ్ముకునే స్థాయికి దిగజారి పోయామని, ఓటు మన బిడ్డల రాష్ట్ర భవిష్యత్తు అనేది అందరూ గుర్తించుకోవాలని కనీసం పట్టభద్రుల దగ్గర నుంచైనా ఆ మార్పు మొదలవ్వాలని అన్నారు. టిడిపి తరఫున పోటీ చేసే అభ్యర్థి మంచి వ్యక్తి అనే సామాజిక స్పృహ కలిగిన వారిని, వైసిపి అభ్యర్థిని చూస్తే నకిలీ మద్యం కేసులో ఏ 3 గా ఉన్న ముద్దాయిని భూ కబ్జాదారుడని అన్నారు. టిడిపి నాయకులు తప్పు చేస్తుంటే చంద్రబాబునాయుడు చూస్తూ ఊరుకోరని బెత్తం తీసుకుంటారని ఆయనొక అడ్మినిస్ట్రేటర్ అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అలా కాకుండా 'తాను రాష్ట్రాన్ని దోచుకుంటాను, మీరు స్థానికంగా దోచుకోండి..' అన్న చందంగా వ్యవహరిస్తున్నారని, దానికి ఉదాహరణ రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి చేసిన అరాచకాలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, మాజీ కార్పొరేటర్ రాజా నాయుడు, సాబీర్ ఖాన్, కనపర్తి గంగాధర్, జహీర్, ఇలియాస్ , మునాఫ్, ఇమ్రాన్, కరిముల్ల, బాబు, వెంకటలక్ష్మీ, నవీన్ పాల్గొన్నారు.

## విజయవాడ మహా ధర్నాను జయప్రదం చేయండి

### సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: విజయవాడలో నిర్వహించ నున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య బుధవారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. సీపీఐ రాష్ట్ర సమితి టిడ్కో గృహాలు, జగనన్న కాలనీలలో నెలకొన్న సమస్యలపై గత రెండు నెలల నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో పోరాటం చేస్తోందని, అక్కడి సమస్యలపై సంబంధిత జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లిందని, అయినా అవి పరిష్కరిం చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, దీనిపై రాష్ట్ర వ్యాప్తం గా టిడ్కో గృహాలు, జగనన్న కాలనీల బాధితుల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ ఆధ్వర్యంలో విజయవాడ లో నేడు జరుగుతున్న మహా ధర్నా కార్యక్ర మంలో నెల్లూరు జిల్లా నుండి లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యల పై ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు పోరాటం చేయాలని దామా అంకయ్య పిలుపు నిచ్చారు.

## కొమ్మలపూడిలో చెత్త సంపద కేంద్రం తనిఖీ

### సర్పంచ్ వేణుగోపాల్ తో సమీక్ష

విశాలాంధ్ర -మనుబోలు: కొమ్మలపూడిగ్రామంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఎస్ డబ్ల్యూ పిసిని, అంగన్‌వాడీ సెంటర్ ను బుధవారం సందర్శించి అక్కడ పిల్లలు ఆహారాన్ని తనిఖీ చేశారు. స్వయంగా తిని రుచి చూశారు. బాలింతలను, గర్భవతు లను అక్కడే ఉన్న ఎఎన్ఎం, ఎంపిహెచ్ డబ్ల్యు తెలుసుకున్నారు. వాళ్లకి అందిస్తున్న ఆహారాన్ని మెనూ ప్రకారం అందిస్తు న్నారా? లేదా? చూశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బందెల వేణుగోపాల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అభిషేక్, ఫీల్డ్ అసిస్టెంట్ బట్ట మధుబాబు పాల్గొన్నారు. సర్పంచ్ వేణుగోపాల్ పంచె కట్టులో కనిపించడం ఎంపీడీఓ తనిఖీలో విశేషం. వేణు కట్టిన పంచెను గ్రామస్తులు ప్రత్యేకంగా గమనించడం. మరి కొందరు వేణు పంచపై పంచ్ లు వేయడం విశేషం.

## పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర–నెల్లూరు: మండల కేంద్రమైన కలిగిరిలో పాతురులో తూర్పు రాయలసీమ పట్ట భద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల టీడీపీ కన్వీనర్ బిజ్జం క్రిష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి పట్ట భద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ని ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన మండలిని రద్దు చేస్తానని చెప్పిన వైసీపీ ప్రభుత్వానికి ఓటు అడిగే అర్హత కూడా లేదన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ శ్రీకాంత్ మంచి వ్యక్తి విద్యా సంస్థలకు చైర్మన్ టీడీపీలో అనేక సేవా కార్యక్రమాలు చేశారన్నారు. ఆయనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ కల్లూరి చంద్రమౌళి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కాకు మహేష్, టీడీపీ నాయకులు ఊసా మాల్యాద్రి, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి స్వర్ణ కొండయ్య, నిశంకర సురేష్ పలువురు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మికునికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కావలి: రూరల్ మండలం తాళ్ల పాలెం పంచాయతీ పరిధి లోని జువ్విగుంట పాలెం గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు కుడుమల హనుమాలుకు నెల్లూరు జిల్లా గౌడ కల్లుగీత పారిశ్రామికుల సంఘం నాయకులు బుధవారం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల హనుమాలు కల్లు గీస్తూ చెట్టు మీద నుంచి పడటంతో వెన్నుముక కు గాయం అయినది. విషయం తెలుసుకున్న జిల్లా నాయకులు బాధితున్ని ఇంటి దగ్గరికి వెళ్లి పరమర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. దివంగత కోసూరు గోవిందయ్య గౌడ్ ఆశయాల బాటలో జిల్లాలోని అన్ని మండలాలలో, అన్ని గ్రామాలలో గీత కార్మికుడికి ఆపద జరిగితే తామున్నామని, వెన్ను తట్టి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం చేస్తున్న పెద్దలకు బాధితుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోట ప్రభాకర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరు రాజశేఖర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల రామకృష్ణ గౌడ్, రావుల రంగయ్య గౌడ్, కావలి డివిజన్ అధ్యక్షులు మోర్ల వెంకటేశ్వర్లు గౌడ్, అలపాక రవి గౌడ్, రూరల్ అధ్యక్షులు పంది పెంచలయ్య గౌడ్, కమలాపురి శ్రీనివాసులు గౌడ్, దద్దాల ప్రభాకర్ గౌడ్, కోసూరు చిన్న గోవిందయ్య గౌడ్, బండ్ల తిరుపతి గౌడ్, చేబ్రోలు వెంకట్రావ్ గౌడ్, మోర్ల మాచర్ల గౌడ్, వావిళ్ళ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాలు సిద్ధం

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నిక ల ఓటర్ల తుది జాబితా సిద్ధమైంది. జాబితా పట్టభద్రుల నియోజక వర్గానికి 6 జిల్లాల పరిధిలో 320 పోలింగ్ స్టేషన్లు, మొత్తం ఓటర్లు 3,81,181 మంది ఉన్నారు. ఇందులో పురుషులు2,45,866, మహిళలు 1,35,284 మంది, ఇతరులు31 మంది వున్నారు.

ఉపాధ్యాయుల నియోజక వర్గానికి 6 జిల్లాలో పరిధిలో 175 పోలింగ్ స్టేషన్లు మొత్తం ఓటర్లు 27,694 ఇందులో పురుషులు 16,825 కాగా, మహిళలు 10,869 మంది ఉండగా ఇందులో పట్టభద్రుల సంబం ధించి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లో 79 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఓటర్లు 1,07,635 మంది ఇందులో 68,423 పురుషులు, 39,205 మంది మహిళలు ఏడుగురు ఇతరులు ఉన్నారు. నెల్లూరు–ఉపాధ్యా యుల నియోజకవర్గ ఎం.ఎల్.సి ఓటర్లకు సంబందించిశ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లో 39 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఓటర్లు: 8,165 ఇందులో 4,915 పురుషులు 3,250 మంది మహిళలు ఉన్నారు.

**నెల్లూరు జిల్లాలో 95 సమస్యాత్మక కేంద్రాలు:** నెల్లూరు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మొత్తం 1,15,800 మంది ఓటర్లు ఉండగా వారిలో పట్టభద్రుల ఎన్నికకు 1,07,635 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబంధించి 8,165 మంది ఓటర్లు ఉన్నారు.95 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. 1,332 మంది పోలీసు,904 మంది ఎన్నికల సిబ్బందిని నియ మించారు.

## పదవీ విరమణ పొందిన ఎస్ఐకి ఘన సన్మానం

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: ఎస్‌బి ఎస్ఐ ఎస్‌కె సుకుం బాషాని శాలువా, మెమెంటో లతో ఎస్పీ విజయరావు సత్కరించి ఘన వీడ్కోలు పలికారు. 983 బ్యాచ్‌లో కానిస్టేబుల్ గా ఎంపికై, జిల్లాలో పలు స్టేషన్‌లలో విధులు నిర్వహించి, ఎస్‌బిలో సంవత్సరం నుండి ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. సుకుం బాషా సేవలను ఎస్‌పి కొనియాడి అభినందించారు. ఎస్‌పి ఆధ్వర్యంలో విధులు నిర్వహిం చడం చాలా సంతోషంగా ఉందని, 40 సంవత్సరాలు విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన తనను సన్మానించడం ఆనందంగా వుందని ఎస్‌కె సుకుం బాషా పేర్కొన్నారు.

## ఎన్నికల్లో సహకారాలు అందించాలి

### తిరుపతి ఎమ్మెల్యేని కోరిన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - నెల్లూరు: తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిని ఆయన నివాసంలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో సహాయ సహకారాలు అందించాలని చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్యేను కోరారు. చంద్రశేఖర్ రెడ్డిని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అభినందించి, చంద్రశేఖర్ రెడ్డి గెలుపునకు తమ వంతు సహకారం అంది స్తామని తెలిపారు. అనంతరం చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్యేకి తిరుపతి నియోజక వర్గానికి సంబంధించిన ఓటర్ లిస్ట్ ను అందజేశారు.

## కంచర్ల గెలుపు.. అభివృద్ధికి మలుపు

### - మాజీ శాసన సభ్యులు బొల్లినేని

విశాలాంధ్ర– నెల్లూరు: మండ ల కేంద్రమైన కలిగిరి లో బొల్లినేని క్యాంపు కార్యా లయంలో ఉదయగిరి నియో జక వర్గ మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు, పట్టుభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి శ్రీకాంత్, నియోజకవర్గ ఎమ్మెల్సి ఎన్నికల పరిశీలకులు విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఎనిమిది మండలాల టీడీపీ కన్వీనర్లతో, యూనిట్ క్లస్టర్ ఇంచార్జితో, బూత్ కన్వీనర్లతో గ్రామ స్థాయి నాయకులు, అనుబంధ సంఘాల నాయకులతో పట్టు భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, ఓటర్ వెరిఫికేషన్ తదితర అంశాలపై నిర్వహించిన సమీక్ష సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్ర స్థాయి లో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి నిరోధ కుడిగా పరిపాలన చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఓటు హక్కుతో ప్రజలే అంత మొందించాలని పిలుపు నిచ్చారు. పట్ట భద్రులు ఏకమై పట్ట భద్రుల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి గెలిపించుకోవాలని ఆయన కోరారు. శాసన మండలి రద్దు చేస్తామని ప్రకటించిన సి.యం జగన్‌కు ఎమ్మెల్సి ఓటు అడిగే హక్కు లేదన్నారు. పెర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి నకిలీ మద్యం కేసులో నిందితుడని అతన్ని శాసన మండలికి పంపితే భవిష్యత్‌లో ఎన్నో అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. శ్రీకాంత్ మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అన్నారు. అతన్ని గెలిపిస్తే నిరుద్యోగుల గొంతుకై శాసన మండలిలో పోరాడ తారని వారు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కంభం విజయ రామిరెడ్డి, చెంచుల బాబు యాదవ్, పాపారావు, దామాచర్ల సత్య, బి. రామారావు, బిజ్జం క్రిష్టా రెడ్డి, వెంగపనాయుడు వేణు, నియోజక వర్గం లోని టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాదిగ అమర వీరుల సంస్మరణ సభ

విశాలాంధ్ర–నెల్లూరు:మండ ల కేంద్రమైన కలిగిరిలో ఆర్అండ్‌బి బంగ్లాలో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సమా వేశంలో ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ జాతి కోసం మేము సైతం అంటూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం వీరోచిత పోరాటంలో ప్రాణ లర్పించిన అమర వీరుల చిత్ర పటా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీ కరణ సాధించనప్పుడే అమర వీరుల ఆత్మకు శాంతి కల్గుతుందని తెలి పారు. అందుకు ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించే దాకా పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిపోగు వెంగళరావు మాదిగ ఎంఆర్‌పీఎస్ మండలం ఇన్‌చార్జి బొర్రా వెంగళ రావు మాదిగ, ఎంఎస్‌పి కో కన్వీనర్, కర్రా శామ్యూల్, పోతిపోగు కొండయ్య, పందల శ్రీనివాస్, మొద్దు మస్తాన్, తుమ్మూరు సుధీర్, బక్కా కృష్ణ మూర్తి పాల్గొన్నారు.

## భూమి కేటాయింపు పై దర్జీల హర్షం

విశాలాంధ్ర–నెల్లూరు సిటీ: తమ అసోసియేషన్ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి మంజూరు చేసినందుకు నగర ఎమ్మెల్యే పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ కు ధన్య వాదాలు తెలుపుతున్నామని, టైలరింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పి.మురళి మాట్లాడారు. సుమారు 9 సంవత్సరాల క్రితం తమకి ఇచ్చిన హామీని నగర ఎమ్మెల్యే నెరవేర్చడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రతి టైలర్ కు భరోసా కల్పించే విధంగా టైలరింగ్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి నిధులను ఏర్పాటు చేసిన ఘనత సీఎం జగన్ కే దక్కిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు ఎన్. బాబు, ఎస్ కే.బాబు, పి.యానాదయ్య, ఎస్ డి.కమ్రుద్దీన్ పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర– మర్రిపాడు: మర్రిపాడు మండలంలోని చుంచులూరు, పడమటి నాయుడుపల్లి, నాగినేనిగుంట, సింగణపల్లి గ్రామాల్లోని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ లను కలసి మొదటి ప్రాధాన్యత ఓటును కంచర్ల శ్రీకాంత్ కి వేసి గెలిపించాలని టీడీపీ మండల అధ్యక్షులు అరికట్ల జనార్దన్ నాయుడు ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు యలగాల వెంకటేశ్వర్లు, కర్రావుల శ్రీనివాసులు, మాదుపూరు చంద్రబాబు, శాఖాపురం సురేష్ పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ నిబంధనలు ప్రకారం బ్యాలెట్ బాక్సులు సిద్ధం: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: జిల్లాలో జరగనున్న పట్టభద్రులు, ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ల ఏర్పాట్లు నిబంధ నలు మేరకు చేపట్టాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.వి.ఎన్. చక్రధ ర్ బాబు, అధికా రులను ఆదేశించారు. జిల్లాలో ఈ నెల 13వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బుధవారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి చక్రధర్ బాబు, నెల్లూరు ఆర్డీఓ మాలోలతో కలసి డి.కె.డబ్ల్యూ కళాశాలలో నెల్లూరు డివిజన్ కు సంబంధించి చేపట్టనున్న డిస్ట్రిబ్యూషన్ , రిసెప్షన్ సెంటర్ల ఏర్పాట్లును, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు,ఆదేశాలు ఇచ్చారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు ప్రకారం అవసరమైన బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేయడంతో పాటు బ్యారి కేడింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు హనుమాన్ ప్రసాద్, నెల్లూరు రూరల్ తహాశీల్దార్ సుబ్బయ్య, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్దవరం సచివాలయ సాధారణ సమన్వయ సమావేశం

విశాలాంధ్ర–రాపూరు: రాపూరు మండ లం లోని సిద్దవరం పంచాయతీ సచివాలయం లో వైసిపి మాజీ మండల కన్వీనర్ కలపాటి మధు సూధనరెడ్డి ఆధ్వర్యంలో, వాలంటీర్లు కు, గృహ సార థులకు బుధవారం సాధారణ సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశం లో మాజీ మండల కన్వీనర్ కలపాటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సిద్దవరం పంచాయతీలో ఉన్న ప్రతి గ్రామ వాలంటీరు వారి పరిధిలో వున్న గృహ సారధులను సమన్వయంతో కలుపుకుని జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకా లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూ డాలని, కలసిమెలసి పని చేయాలని ఈ కార్యక్రమంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు మూరంరెడ్డి రామిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు గుమ్మా బాలకృష్ణయ్య, మాంతంగి వెంకటేశ్వర్లు గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు గృహసారథులు, వైసీపీ గ్రామ నాయ కులు కార్యకర్తలు, రాపూరు మండల సోషల్ మీడియా కో-కన్వీనర్ గుమ్మా వెంకటేశ్వ ర్లు పాల్గొన్నారు.

## సీఎం జగన్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: '175 సీట్లలో పోటీ చేసే దమ్ము చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కు ఉందా? అని సీఎం జగన్ రెడ్డి ప్రశ్నించడం హాస్యాస్పద మని, అదే 175 సీట్లలో ఒక్క దాంట్లో అయినా మీతో కలిసి వచ్చే పార్టీ ఈ రాష్ట్రంలో ఒక్కటైనా ఉందా? ఆర్థిక నేరస్తుడు, అరాచక వాది, నియంత అయిన నీతో ఎవరైనా పొత్తు పెట్టుకుంటారా..? పాలనాధికారం ఇచ్చిన ప్రజలను మోసం చేసిన వ్యక్తివి నువ్వు ప్రజల కోసమే ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేసే టిడిపిని విమర్శించడం ఏమిటి?' అని ప్రశ్నించారు. 1983 నుంచి పలు ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేశామని, మరికొన్ని ఎన్నికల్లో కలిసొచ్చిన పార్టీలతో పొత్తు పెట్టుకున్నామని, ఎన్డీఏ, యూపీఏ, నేషనల్ ఫ్రంట్ వంటి అనేక కూటములు ఈ దేశాన్ని పాలించాయని కొన్నింటిలో మేం కూడా భాగస్వాము లయ్యామని, ప్రజలతో అధికారం పంచుకోవడం కోసమే పొత్తుల రూపంలో కొన్ని పార్టీలు కలిసివస్తున్నాయని, మీతో ఎవరూ కలిసివచ్చే ప్రసక్తే లేదన్నారు. దాన్ని గొప్పగా అభివర్ణించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నాలుగు పార్టీలు కలసి అధికారాన్ని పంచుకోవడాన్ని హేళనగా మాట్లాడటం మీ నియంతృత్వ పోకడలకు నిదర్శనం అన్నారు.

## ఉత్సాహంగా ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ ఆత్మీయ సభ

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: ప్రైవేటు ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ ఆత్మీయ సభ గూడూరులో ఉత్సహంగా సాగింది. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ గా చంద్రశేఖర్ రెడ్డి చేసిన సేవలను పలువురు ఉపాధ్యాయులు వివరిం చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో చంద్రశేఖర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డిని అభినందించి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలు తన దృష్టికి వచ్చాయని ఇప్పటికే కొన్నింటిని పరిష్కరిం చామన్నారు. భవిష్యత్తు లో ప్రైవేట్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు,ఇళ్ల స్థలాలు మంజూరు కృషి చేస్తానని. చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు.

## కాకర్ల ట్రస్ట్ ద్వారా పని ముట్లు, ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర– నెల్లూరు: కలిగిరి మండలంలో గత నెల 8 న కాకర్ల ట్రస్ట్ ప్రారంభోత్సవం సందర్భంగా నిరుపేద రైతులు పనిముట్లు కోసం నమోదు చేసుకొన్న వారికి పనిముట్లు ఉచితంగా ఇచ్చే కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని నాగసముద్రం గ్రామంలో రైతు భరోసా కేంద్రానికి ఒక నూతన పవర్ స్ప్రేయర్ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించారు. ఈ గ్రామంలో నిరుపేద రైతులు వారికి అవసరమైనప్పుడు ఈ కేంద్రం నుండి పవర్ స్ప్రేయర్ తీసుకొని వినియోగించు కోవచ్చునని గ్రామస్థులకు తెలిపారు. ఇలానే ఏ ఏ గ్రామాలలో అవసరమో వారి అభ్యర్థన మేరకు అక్కడ సచివాలయాలలో లేదా రైతు భరోసా కేంద్రాలలో పవర్ స్ప్రేయర్లు అందిస్తామని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ తెలిపారు. అనంతరం యాక్సిడెంట్ లో కాలు పోగొట్టుకొని దేగా రాఘవేంద్ర రావు కు 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సురేష్ గారి వెంట వెలుగోటి మధు, గ్రామ సర్పంచ్ దమ్ము శ్రీనివాస్, ఉప సర్పంచ్ అక్కెం హజరత్ రెడ్డి, మధు రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## క్రీడాకారునికి ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర - కావలి: క్రికెట్ క్రీడలో విశేషంగా రాణిస్తూ ఉన్న రూరల్ మండలం తాళ్లపాలెం గ్రామానికి చెందిన క్రీడాకారుడు ఉప్పాల వేణు గౌడ్ కు ఆర్థిక సహాయం అందజేశారు. పట్టణంలోని వైకుంట పురం శివాలయ ప్రాంగ ణంలో జరిగిన కార్య క్ర మంలో ఉప్పాల వేణు గౌడ్ కు కావలి డివిజన్ గౌడ కల్లుగీత పారిశ్రామికుల సంఘం తరపున రూ.52,116 అందజేశారు. కాకినాడ అకాడమిలో శిక్షణ కోసం ఈ ఆర్థిక సహాయం అందజేశారు. ప్రతినెల పదివేల రూపాయలు చొప్పున ఒక సంవత్స రం మొత్తం అయ్యే ఖర్చు భరిస్తానని నెల్లూరు జిల్లా గౌడ్ కల్లుగీత పారిశ్రామికుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరు రాజశేఖర్ గౌడ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల రామకృష్ణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రావుల రంగయ్య గౌడ్, కావలి డివిజన్ అధ్యక్షులు మోర్ల వెంకటేశ్వర్లు గౌడ్, కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి పంది వెంకయ్య గౌడ్, కమలాపూరి శ్రీనివాసులు గౌడ్, పంది పెంచలయ్య గౌడ్, దద్దాల ప్రభాకర్ గౌడ్, తుళ్లూరు సురేష్ గౌడ్, ఉప్పాల శ్రీనివాసులు గౌడ్, తుళ్లూరు కలగయ్య గౌడ్, మోర్ల మాచర్ల గౌడ్, బల్ల కేశవులు గౌడ్, పరుసూరు మాలాద్రి గౌడ్, సత్యవోలు అగ్రహారం సర్పంచ్ చేబ్రోలు వెంకట్రావు, కమలాపూరి రాంబాబు, ఉప్పాల వెంకటరావు గౌడ్, పైడి తిరుపతి గౌడ్, కోసూరు చిన్న గోవిందయ్య గౌడ్, ఉప్పాల మురళి గౌడ్, బండ్ల తిరుపతి గౌడ్, ఉప్పాల శివయ్య గౌడ్ పాల్గొన్నారు.

## పాదయాత్ర తాత్కాలిక వాయిదా

### -ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్

విశాలాంధ్ర–నెల్లూరు సిటీ: ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సుల్లో తమకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిం చాలని డిమాండ్ చేస్తూ, తలపెట్టిన పాదయాత్రను తాత్కారికంగా వాయిదా వేస్తున్నట్లు ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కేవీఎస్ఆర్. వరప్రసాద్ మాట్లాడారు. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.అప్పిరెడ్డి, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ ముస్తఫా తదితర పెద్దలు తమ సమస్యల, డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. దీంతో తాము తాత్కారికంగా పాదయాత్రను వాయిదా వేస్తున్నామన్నారు.